# TET - II

# తెలుగు ప్రాక్టీస్ బిట్స్

1. పరబ్రహ్మం పాఠ్యభాగ రచయిత ఎవరు ?
   ఎ) పోతన బి) అన్నమాచార్యులు సి) తిరుమలాచార్యులు డి) వీరబ్రహ్మం
2. అన్నమయ్య ఏ కాలానికి చెందిన వాడు ?
   ఎ) 14 వ శతాబ్దం బి) 16 వ శతాబ్దం సి) 15 వ శతాబ్దం డి) 17 వ శతాబ్దం
3. అన్నమయ్య బిరుదు ?
   ఎ) ప్రజాకవి బి) పద కవితా పితామహుడు
   సి) సహజ పండితుడు డి) పైవన్నీ
4. ''పరబ్రహ్మం'' పాట ఏ లయలో ఉంది ?
   ఎ) తందనాన బి) సరిగమప సి) కర్ణాటక సంగీతం డి) ఇవేవీ కాదు
5. 'వాణి నారాణి' అని ఆత్మ విశ్వాసాన్ని ప్రకటించిన కవి ఎవరు ?
   ఎ) పిల్లలమర్రి పిన వీరభద్రుడు బి) నంది తిమ్మన
   సి) పింగళి సూరన డి) అల్లసాని పెద్దన
6. పిల్లల మర్రి పిన వీర భద్రుడు ఎవరి ఆస్థాన కవి ?
   ఎ) తుళువ నరసరాయలు బి) వీర నరసింహరాయలు
   సి) కృష్ణ రాయలు డి) సాళువ నరసింగ రాయలు
7. పిల్లల మర్రి పిన వీరభద్రుని రచన ?
   ఎ) శృంగార శాకుంతలం బి) జైమినీ భారతం
   సి) మొదటి రెండూ డి) పారిజాతా పహరణం
8. శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థానంలోని శతక కవి ఎవరు ?
   ఎ) మారన వెంకయ్య బి) ధూర్జటి సి) కంచర్ల గోపన్న డి) బద్దెన
9. 'ధూర్జటి' రచన?
   ఎ) కాళహస్తీశ్వర శతకం బి) కాళహస్తీశ్వర మహాత్మ్యం
   సి) మొదటి రెండు డి) వసు చరిత్ర
10. 'ప్రబంధ యుగం' అని ఏకాలాన్ని అంటారు ?
    ఎ) 15 వ శతాబ్దం బి) 17 వ శతాబ్దం సి) 14 వ శతాబ్దం డి) 16 వ శతాబ్దం
11. 'పారిజాతాపహరణం' గ్రంథ రచయిత ఎవరు ?
    ఎ) భట్టు మూర్తి బి) పెద్దన సి) నంది తిమ్మన డి) పినవీర భద్రుడు

12. 'ముక్కు తిమ్మనార్య ముద్దు పలుకు' అని లోక ప్రసిద్ధి పొందిన కవి ?

ఎ) నంది తిమ్మన బి) పింగళి సూరన సి) రామరాజ భూషణుడు డి) అల్లసాని పెద్దన

13. ఎర్రన రచనలలో ప్రోలయ వేమారెడ్డికి అంకితమిచ్చిన రచన?

ఎ) రామాయణం బి) హరివంశం సి) మొదటి రెండు డి) నృసింహ పురాణం

14. 'ఆంధ్ర కవితా' పితామహుడు అను బిరుదు గల కవి ?

ఎ) అన్నమయ్య బి) క్షేత్రయ్య సి) నంది తిమ్మన డి) అల్లసాని పెద్దన

15. 'మను చరిత్ర' కు ఆధార గ్రంథం ?

ఎ) బ్రహ్మ పురాణం బి) మార్కండేయ పురాణం సి) గరుడ పురాణం డి) పద్మ పురాణం

16. 'మార్కండేయ పురాణం' గ్రంథ రచయిత ?

ఎ) సూరన బి) మారన సి) తిమ్మన డి) మల్లియ రేచన

17. అల్లసాని పెద్దన రచన?

ఎ) మను చరిత్ర బి) వసు చరిత్ర సి) యయాతి చరిత్ర డి) రాజశేఖర చరిత్ర

18. ' ఆంధ్రభోజుడు' అనేది ఎవరి బిరుదు ?

ఎ) శ్రీ కృష్ణ దేవరాయలు బి) అల్లసాని పెద్దన సి) భట్టుమూర్తి డి) నంది తిమ్మన

19. 'స్వారోచిష మను సంభవం' అను పేరు గల రచన?

ఎ) వసు చరిత్ర బి) స్వరోచి చరిత్ర సి) మను సంభవం డి) మను చరిత్ర

20. వేమన ఏ కాలానికి చెందినవాడు?

ఎ) 16 వ శతాబ్దం బి) 17 వ శతాబ్దం సి) 18 వ శతాబ్దం డి) 15 వ శతాబ్దం

21. ''విశ్వదాభి రామ వినురవేమ'' అనేది ఏ శతకానికి మకుటం?

ఎ) వేమన శతకం బి) భాస్కర శతకం సి) సుమతీ శతకం డి) కుమార శతకం

22. వేమన శతకంలోని పద్యాలు ఏ ఛందస్సుకు చెందినవి?

ఎ) తేటగీతి బి) సీసం సి) ఆటవెలది డి)కందం

23. వేమన బిరుదు?

ఎ) సహజ కవి బి) భక్త కవి సి) తత్వ కవి డి) ప్రజా కవి

24. మారన వెంకయ్య రచించిన శతకం?

ఎ) సుమతీ శతకం బి) కుమార శతకం సి) దాశరథీ శతకం డి) భాస్కర శతకం

25. మారన వెంకయ్య ఏ కాలానికి చెందినవాడు?

ఎ) 17వ శతాబ్దం బి) 16వ శతాబ్దం సి) 18వ శతాబ్దం డి) 15వ శతాబ్దం

26. 'భాస్కర శతకం'లోని ప్రధాన అలంకారం?

ఎ) శ్లేష బి) దృష్టాంత సి) ఉల్లేఖ డి) వ్యాజస్తుతి

27. దాశరథీ శతకాన్ని రచించినదెవరు?

ఎ) కంచర్ల గోపన్న  బి) రామదాసు  సి) మొదటి రెండూ  డి) ధూర్జటి

28. కంచర్ల గోపన్నకు మరో పేరు?

ఎ) గోపరాజు  బి) రామభక్త  సి) దాసరాజు  డి) రామదాసు

29. కాలజ్ఞానిగా ప్రసిద్ధికెక్కిన వారు?

ఎ) వీరబ్రహ్మం  బి) వేమన  సి) మొదటి ఇద్దరు  డి) రామదాసు

30. 'కాళికాంబా సప్తశతి' రచయిత?

ఎ) కాళిదాసు  బి) భారవి  సి) వీరబ్రహ్మం  డి) ఫక్కి అప్పుల నరసింహం

31. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రచన?

ఎ) గోవింద వాక్యాలు  బి) సిద్ధబోధం  సి) కాళీమకుట కందాలు  డి) ఇవన్నీ

32. కిందివారిలో 17వ శతాబ్దానికి చెందని వారు?

ఎ) కంచర్ల గోపన్న  బి) వీరబ్రహ్మం  సి) బద్దెన  డి) మారన వెంకయ్య

33. ఏనుగు లక్ష్మణ కవి ఏ కాలానికి చెందినవాడు?

ఎ) 16వ శతాబ్దం  బి) 18వ శతాబ్దం  సి) 17వ శతాబ్దం  డి) 19వ శతాబ్దం

34. సుభాషిత త్రిశతిని రచించిన వారు?

ఎ) భర్తృహరి  బి) ఏనుగు లక్ష్మణ కవి  సి) పుష్పగిరి తిమ్మన  డి) వీరందరూ

35. భర్తృహరి ఏ కాలానికి చెందినవాడు?

ఎ) క్రీ.శ. 8వ శతాబ్దం  బి) 9వ శతాబ్దం  సి) 7వ శతాబ్దం  డి) 6వ శతాబ్దం

36. భర్తృహరి సుభాషిత త్రిశతిని ఆంధ్రీకరించింది ఎవరు?

ఎ) ఏనుగు లక్ష్మణ కవి  బి) ఎలకూచి బాలసరస్వతి

సి) పుష్పగిరి తిమ్మన  డి) వీరందరూ

37. కిందివారిలో ఏనుగు లక్ష్మణ కవి రచన?

ఎ) రామేశ్వర మాహాత్మ్యము  బి) రామ విలాసము

సి) గంగా మాహాత్మ్యము  డి) ఇవన్నీ

38. ద్విపాద మకుటం గల శతకం?

ఎ) దాశరథీ శతకం  బి) ఆంధ్రనాయక శతకం  సి) వేమన శతకం  డి) వృషాధిప శతకం

39. 'ఆంధ్రనాయక శతక' రచయిత?

ఎ) కాసుల పురుషోత్తమ కవి  బి) శరభాంకుడు

సి) ఫక్కి అప్పల నరసయ్య  డి) బద్దెన

40. కాసుల పురుషోత్తమ కవి రచనలకు వన్నె తెచ్చిన అలంకారం?

ఎ) అర్థాంతరన్యాస బి) ఉపమ సి) ఉత్ప్రేక్ష డి) రూపకము

41. కృష్ణా జిల్లా దేవరకోట రాజు ''రాజా అంకినీడు బహదూర్'' ఆస్థానకవి ?

ఎ) శరభాంకుడు బి) భర్తృహరి

సి) కాసుల పురుషోత్తమ కవి డి) రామదాసు

42. కాసుల పురుషోత్తమ కవి నామాంతరం?

ఎ) రామరాజు బి) కవిరాజు సి) ఉత్తమ రాజు డి) పుల్లమ రాజు

43. 'ఆంధ్రనాయక శతకం'లోని అలంకారం?

ఎ) అర్థాంతరన్యాస బి) వ్యాజస్తుతి సి) దృష్టాంత డి) అనుప్రాస

44. కాకతీయ ప్రతాపరుద్రుని కాలానికి చెందిన కవి ?

ఎ) శరభాంకుడు బి) నన్నయ సి) ఏనుగు లక్ష్మణ కవి డి) ధూర్జటి

45. 'శరభాంక లింగమా' అనే మకుటంతో శతకం రాసిన వారు?

ఎ) బద్దెన బి) ఫక్కి అప్పల నరసయ్య సి) శరభాంకుడు డి) వీరబ్రహ్మం

46. 'ఫక్కి అప్పల నరసయ్య' ఏ కాలానికి చెందినవాడు?

ఎ) 18వ శతాబ్దం బి) 17వ శతాబ్దం సి) 20వ శతాబ్దం డి) 19వ శతాబ్దం

47. 'ఫక్కి అప్పల నరసయ్య' రచించిన శతకం ఏది?

ఎ) భాస్కర శతకం బి) కుమార శతకం సి) దాశరథీ శతకం డి) సుమతీ శతకం

48. 'గువ్వల చెన్న శతకం' రచయిత ఎవరు?

ఎ) గువ్వల చెన్నడు బి) గువ్వల చిన్నడు సి) గువ్వల రాజు డి) వీరందరూ

49. ప్రాచీన కావ్యభాషకు నేటికీ ప్రామాణికంగా భావించే వ్యాకరణం ఏది?

ఎ) ఆంధ్రశబ్ద చింతామణి బి) ప్రౌఢ వ్యాకరణం

సి) ఆంధ్ర భాషా భూషణం డి) బాల వ్యాకరణం

50. కిందివాటిలో చిన్నయసూరి రచన?

ఎ) నీతిచంద్రిక బి) బాల వ్యాకరణం సి) ఆంధ్ర శబ్దానుశాసనం డి) ఇవన్నీ

51. చిన్నయసూరి నడిపిన సాహిత్య పత్రిక?

ఎ) విభక్తి బోధిని బి) సుజన రంజని

సి) సాహితీసుధ డి) నవ్య సాహిత్యమాల

52. చిన్నయసూరి బిరుదేది?

ఎ) కళాప్రపూర్ణ బి) పద్మవిభూషణ సి) సూరి డి) చిన్నయ

53. సంస్కృతంలో విష్ణు శర్మ రచించిన గ్రంథం?

ఎ) పంచతంత్రం బి) నీతిచంద్రిక సి) మొదటి రెండు డి) లబ్దనాశము

54. గ్రామం పుట్టినప్పటి నుంచి గ్రామంలో నడిచిన చరిత్ర?

ఎ) కొప్పర్రు　　బి) పాలపర్రు　　సి) కైఫియ్యతు　　డి) గ్రామకరణం

55. 'కైఫియ్యతు' అనేది ఏ భాషా పదం?

ఎ) గ్రీకు　　బి) హిందుస్థాని　　సి) లాటిన్　　డి) అరబ్బీ

56. 'ముత్యాల సరాలు' ఛందములోని పాఠ్యాంశాలు?

ఎ) కన్యక　　బి) కన్యాశుల్కం　　సి) విశాల భారతం　　డి) ఇవన్నీ

57. గురజాడ అప్పారావు జన్మస్థలం?

ఎ) విజయనగరం　　బి) విశాఖపట్టణం　　సి) శ్రీకాకుళం　　డి) గుంటూరు

58. తొలి తెలుగు కథానిక ?

ఎ) సంస్కర్త హృదయం　　బి) మీ పేరేమిటి　　సి) దిద్దుబాటు　　డి) మతం – విమతం

59. కిందివాటిలో గురజాడ రచించిన నాటకం?

ఎ) కన్యాశుల్కం　　బి) కొండుభట్టీయం　　సి) బిల్హణీయం　　డి) ఇవన్నీ

60. 'కన్యాశుల్కం' నాటకానికి శతాబ్ది ఉత్సవాలు ఎప్పుడు జరిగాయి?

ఎ) 1983　　బి) 1993　　సి) 1987　　డి) 1997

61. 'లియో టాల్‌స్టాయ్' ఏ దేశానికి చెందినవాడు?

ఎ) ఫ్రాన్సు　　బి) జర్మనీ　　సి) ఇంగ్లండ్　　డి) రష్యా

62. 'లియో టాల్‌స్టాయ్' రచించిన నవల?

ఎ) వార్ అండ్ పీస్　　బి) అన్నా కెరీనినా　　సి) మొదటి రెండూ　　డి) యక్ష ప్రశ్నలు

63. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని చాటిన కవి?

ఎ) దాశరథీ　　బి) ఆరుద్ర　　సి) ఆత్రేయ　　డి) కాళోజీ

64. దాశరథీ కృష్ణమాచార్యులు గారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇచ్చిన బిరుదు ఏది?

ఎ) పద్మ భూషణ　　బి) పద్మ విభూషణ　　సి) కళాప్రపూర్ణ　　డి) పద్మశ్రీ

65. కిందివాటిలో దాశరథి రచన?

ఎ) అగ్నిధార　　బి) రుద్రవీణ　　సి) అమృతాభిషేకం　　డి) ఇవన్నీ

66. దాశరథీ ఏ రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది?

ఎ) కవితా పుష్పకం　　బి) తిమిరంతో సమరం　　సి) పునర్నవం　　డి) గాలిబ్ గీతాలు

67. 1977లో ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా నియమించబడిన కవి ఎవరు?

ఎ) సి. నారాయణ రెడ్డి　　బి) దాశరథి

సి) తాపీ ధర్మారావు　　డి) సురవరం ప్రతాపరెడ్డి

68. 'పుష్ప విలాపం' కావ్య రచయిత?

ఎ) జంధ్యాల పాపయ్య శాస్త్రి　　బి) దాశరథీ కృష్ణమాచార్యులు

సి) గురజాడ అప్పారావు　　డి) నండూరి రామ్మోహన రావు

69. 'కరుణ శ్రీ' అనేది ఎవరి కలం పేరు?

ఎ) దాశరథీ బి) జంధ్యాల పాపయ్య శాస్త్రి

సి) తాపీ ధర్మారావు డి) గుడిపాటి వెంకటచలం

70. కిందివాటిలో జంధ్యాల పాపయ్య శాస్త్రి రచన ఏది?

ఎ) తెలుగు బాల శతకం బి) ముద్దు బాలశిక్ష సి) ఉదయశ్రీ డి) ఇవన్నీ

71. 'శైశవ గీతి' పాఠ్యభాగ రచయిత ఎవరు?

ఎ) శ్రీశ్రీ బి) గురజాడ సి) దాశరథి డి) కరుణశ్రీ

72. శ్రీ శ్రీ రచనల్లో ప్రధాన వస్తువు?

ఎ) పేదలు బి) పతితులు సి) పీడితులు డి) వీరందరూ

73. శ్రీ శ్రీ రచించిన భావకవితా సంపుటి?

ఎ) ఖడ్గసృష్టి బి) చరమరాత్రి సి) ప్రభవ డి) అనంతం

74. కిందివాటిలో శ్రీ శ్రీ రచన కానిది?

ఎ) మహాప్రస్థానం బి) వజ్రాయుధం సి) సిప్రాలి డి) మరోప్రస్థానం

75. కింది రచనల్లో శ్రీ శ్రీ ఆత్మకథ?

ఎ) మూడు యాభైలు బి) అనంతం సి) మహాప్రస్థానం డి) ప్రభవ

76. సుప్రసిద్ధ భావకవి నాయని సుబ్బారావు బిరుదు?

ఎ) కళాప్రపూర్ణ బి) పద్మశ్రీ సి) పద్మభూషణ డి) ఇవన్నీ

77. నాయని కృష్ణకుమారి రచించిన యాత్రారచన ?

ఎ) అగ్నిపుత్ర బి) మానస లీల సి) కాశ్మీర దీప కళిక డి) ఏం చెప్పను నేస్తం

78. నాయని కృష్ణకుమారి పరిశోధనా గ్రంథం ఏది?

ఎ) పరిశోధన బి) పరిశీలన

సి) తెలుగు జానపద గేయ గాథలు డి) మానసలీల

79. 'మన జాతి నిర్మాతలు' గ్రంథ రచయిత ?

ఎ) సి. నారాయణ రెడ్డి బి) డి. చంద్రశేఖర రెడ్డి సి) సి. ప్రతాప రెడ్డి డి) దువ్వూరి రామిరెడ్డి

80. తెలుగు దేశంలో సంఘసంస్కరణోద్యమ ప్రారంభకుడు?

ఎ) కందుకూరి వీరేశలింగం బి) రాజారామ మోహనరాయ్

సి) గిడుగు రామమూర్తి డి) ఈశ్వార చంద్ర విద్యాసాగర్

81. పూర్తి అంధుడైనా తన జ్ఞాపకశక్తితో రచనలు చేసింది ?

ఎ) కందుకూరి బి) దాశరథి సి) రాయప్రోలు డి) చిలకమర్తి

82. చిలకమర్తి లక్ష్మీ నరసింహం రచించిన నాటకం?

ఎ) కన్యాశుల్కం  బి) గయోపాఖ్యానం  సి) వరవిక్రయం  డి) చింతామణి

83. చిలకమర్తి లక్ష్మీ నరసింహం రచించిన నవల?

ఎ) గణపతి  బి) సౌందర్య తిలక  సి) మొదటి రెండు  డి) కలుపు మొక్కలు

84. చిలకమర్తికి బిరుదు?

ఎ) మధుర కవి  బి) కళాప్రపూర్ణ  సి) సహజకవి  డి) కవితా విశారద

85. ముళ్లపూడి వెంకటరమణ అద్భుత సృష్టి?

ఎ) బుడుగు  బి) రమణ  సి) బుడతడు  డి) వీరందరూ

86. 'కోనసీమ సైన్సు పరిషత్తు' స్థాపకుడెవరు?

ఎ) సి.వి. సర్వేశ్వర శర్మ  బి) సి.వి. విశ్వేశ్వర రావు  సి) సి. రామశర్మ  డి) సి. వెంకట శర్మ

87. 'పరిష్కారం' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?

ఎ) నవల  బి) నాటిక  సి) కథానిక  డి) ఏకాంకిక

88. సి.వి. సర్వేశ్వర శర్మ ఏ రచనలు జాతీయ బహుమతులు పొందాయి?

ఎ) కొత్తశక్తి జనకాలు  బి) విజ్ఞానంతో వ్యవసాయం

సి) వన శరీర సంపదలు  డి) ఇవన్నీ

89. విజ్ఞాన శాస్త్ర గ్రంథ రచయితల్లో ఒకరు?

ఎ) డి. రామిరెడ్డి  బి) సి.వి. సర్వేశ్వర శర్మ  సి) యం. వెంకటరమణ  డి) ఆర్. భరద్వాజ

90. సి.వి. సర్వేశ్వర శర్మ ఏ జిల్లాకు చెందినవారు?

ఎ) తూర్పు గోదావరి  బి) కృష్ణా  సి) పశ్చిమ గోదావరి  డి) గుంటూరు

91. గ్రామీణ జీవితాన్ని వర్ణించే దువ్వూరి రామిరెడ్డి కావ్యం?

ఎ) వన కుమారి  బి) జలదాంగన  సి) కృషీవలుడు  డి) పానశాల

92. దువ్వూరి రామిరెడ్డి బిరుదు?

ఎ) కవితా విశారద  బి) కవి కోకిల  సి) గౌతమీ కోకిల  డి) గాన కోకిల

93. కిందివాటిలో దువ్వూరి రామిరెడ్డి రచించిన నాటకం?

ఎ) కాంగ్రేసు వాలా  బి) కుంభరాణా  సి) మొదటి రెండూ  డి) పానశాల

94. అనుభూతి ప్రాధాన్యంగా గల కవి?

ఎ) బాల గంగాధర తిలక్  బి) కృష్ణశాస్త్రి

సి) పురుషోత్తమ కవి  డి) శ్రీ శ్రీ

95. 'దేవరకొండ బాల గంగాధర తిలక్' ప్రముఖ రచన?

ఎ) అమృతం కురిసిన రాత్రి  బి) పానశాల

సి) ముంతాజ్ మహల్  డి) గబ్బిలం

96. తిలక్ కవిత్వంలో ప్రముఖంగా కనిపించేవి?

ఎ) సౌందర్య దృష్టి  బి) మానవతా వాదం  సి) ప్రగతిశీల భావాలు  డి) ఇవన్నీ

97. సాహితీ సమితి సభ్యునిగా సాహిత్య సేవ చేసినవారు?

ఎ) సి. నారాయణ రెడ్డి  బి) వేదుల సత్యనారాయణ శాస్త్రి
సి) రామకృష్ణ కవి  డి) బోయ జంగయ్య

98. వేదుల సత్యనారాయణ శాస్త్రి కవితా సంకలనం ఏది?

ఎ) జాతర  బి) ఎచ్చరిక  సి) దీపావళి  డి) ఇవన్నీ

99. వేదుల సత్యనారాయణ శాస్త్రి బిరుదు?

ఎ) గౌతమీ కోకిల  బి) కవి కోకిల  సి) కవితా విశారద  డి) పద్మభూషణ

100. 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు – ప్రయోగములు' అనే పరిశోధనా గ్రంథం ఎవరిది?

ఎ) నాయని కృష్ణకుమారి  బి) జి.వి. సుబ్రహ్మణ్యం
సి) సి. నారాయణ రెడ్డి  డి) చంద్రశేఖర రెడ్డి

101. సి. నారాయణ రెడ్డికి 'జ్ఞాన్‌పీఠ్ అవార్డు' తెచ్చిపెట్టిన కావ్యమేది?

ఎ) నాగార్జున సాగర్  బి) కర్పూర వసంతరాయలు
సి) మధ్యతరగతి మందహాసం  డి) విశ్వంభర

102. ప్రభుత్వ భాషా సాంస్కృతిక వ్యవహారాల సలహాదారుగా పనిచేసిన వారు?

ఎ) దాశరథీ  బి) సి. నారాయణ రెడ్డి  సి) చంద్రశేఖర రెడ్డి  డి) గోపీచంద్

103. సి. నారాయణ రెడ్డి బిరుదు?

ఎ) కవి కోకిల  బి) పద్మభూషణ్  సి) పద్మవిభూషణ్  డి) కవితా విశారద

104. 'అంబేద్కర్' పాఠ్యభాగ రచయిత?

ఎ) బోయ జంగయ్య  బి) బోయ భీమన్న  సి) బోయ విజయభారతి  డి) వీరెవరూ కాదు

105. ఉత్తమ నవలా బహుమతి పొందిన బోయ జంగయ్య గారి రచన?

ఎ) ఎచ్చరిక  బి) పావురాలు  సి) దీపావళి  డి) జాతర

106. శ్రీ శ్రీ స్మారక స్వర్ణపతకాన్ని పొందిన బోయ జంగయ్య కథల సంపుటి?

ఎ) ఎచ్చరిక  బి) జాతర  సి) పావురాలు  డి) దీపావళి

107. నాయని కృష్ణకుమారి కవితా సంకలనం ఏది?

ఎ) అగ్నిపుత్రి  బి) మానస లీల  సి) మొదటి రెండూ  డి) కాశ్మీర దీపకళిక

108. 'కవల పిల్లలు' కథను చెప్పిన వారు?

ఎ) నాయని కృష్ణకుమారి  బి) పాపినేని మహాలక్ష్మమ్మ
సి) నాయని శాంతకుమారి  డి) నాయని సుబ్బారావు

109. 'కవల పిల్లలు' ఎటువంటి కథ?

ఎ) జానపద కథ  బి) ఊకుడు కథ  సి) నోటి కథ  డి) ఇవన్నీ

**110.** అంధుల కోసం లిపిని రూపొందించిన వారు?

ఎ) లూయి బ్రెయిల్ బి) లూయి పాశ్చర్ సి) వాలంటీస్ హవే డి) ఇవన్నీ

**111.** 'మన హాస్యం' గ్రంథ రచయిత?

ఎ) కపిలవాయి లింగమూర్తి బి) రావూరి భరద్వాజ

సి) మునిమాణిక్యం నరసింహా రావు డి) మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి

**112.** హాస్యం దేనిని ఆశ్రయించుకొని ఉంటుంది?

ఎ) శబ్దాశ్రయం బి) భావాశ్రయం సి) అర్థాశ్రయం డి) ఇవన్నీ

**113.** మునిమాణిక్యం నరసింహా రావు హాస్యరచన?

ఎ) తిరుమాళిగ బి) దీక్షితులు సి) కాంతం కథలు డి) ఇవన్నీ

**114.** జి.వి. సుబ్రహ్మణ్యం ఏ పత్రికకు 'కాలం' రాశారు?

ఎ) ఆంధ్రజ్యోతి బి) ఆంధ్రభూమి సి) ఆంధ్రపత్రిక డి) తెలుగు

**115.** కిందివాటిలో జి.వి. సుబ్రహ్మణ్యం రచన ఏది?

ఎ) వీర రసం బి) సారస్వత సౌరభం సి) అభినవ లోచనం డి) ఇవన్నీ

**116.** 'ఆంధ్ర సాహిత్య విమర్శ – ఆంగ్ల ప్రభావం' అనే గ్రంథ రచయిత ఎవరు?

ఎ) ఎం. నరసింహారావు బి) ఆర్. భరద్వాజ సి) జి.వి. సుబ్రహ్మణ్యం డి) కె. లింగమూర్తి

**117.** 'తెలుగు సాహిత్య విమర్శ – అవతరణ – వికాసములు' అనేది ఎవరి పరిశోధనా గ్రంథం?

ఎ) యస్వీ. రామారావు బి) చేకూరి రామారావు

సి) బోయ జంగయ్య డి) నాయని కృష్ణకుమారి

**118.** ఆచార్య యస్వీ రామారావు 'సమవీక్షణం' అనేది?

ఎ) కావ్యం బి) కథల సంపుటి సి) వ్యాస సంకలనం డి) వచన కావ్యం

**119.** డాక్టర్ రావూరి భరద్వాజ పొందిన అవార్డు?

ఎ) సోవియట్ ల్యాండ్ అవార్డు బి) రాజ్యలక్ష్మీ పురస్కారం

సి) అకాడమీ అవార్డులు డి) ఇవన్నీ

**120.** రావూరి భరద్వాజ కథల సంపుటి?

ఎ) కీలు గుర్రం బి) ఉడతమ్మ ఉపదేశం సి) పాకుడు రాళ్లు డి) అన్వీక్షణం

**121.** 'ఉమా మహేశ్వరం' పాఠ్యభాగ రచయిత?

ఎ) ఆర్. భరద్వాజ బి) కె. లింగమూర్తి సి) ఎస్వీ రామారావు డి) టి. శాంతాదేవి

**122.** 'ఉమా మహేశ్వరం' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?

ఎ) పాలమూరు జిల్లా దేవాలయాలు బి) చక్రతీర్థ మహాత్మ్యం

సి) శ్రీమద్భాగవత మహాత్మ్యము డి) రామకథ – సాయిసుధ

**123.** **కింది వాటిలో కపిలవాయి లింగమూర్తి రచించిన శతకం?**

ఎ) ఆర్యా శతకం బి) దుర్గాభర్గ శతకం సి) మొదటి రెండూ డి) నారాయణ శతకం

**124.** **'నాట్యాచార్య వై. భద్రాచార్యులు' పాఠ్యభాగ రచయిత?**

ఎ) మునిమాణిక్యం నరసింహా రావు బి) మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి

సి) రావూరి భరద్వాజ డి) టి. శాంతాదేవి

**125.** **బోయి విజయ భారతి సిద్ధాంత గ్రంథం?**

ఎ) మహాత్మా జ్యోతి బాపూలే

బి) దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం – సాంఘిక పరిస్థితులు

సి) రాముని కృష్ణుని రహస్యాలు డి) బాబాసాహెబ్ అంబేడ్కర్

**126.** **కిందివాటిలో మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి గారి రచన?**

ఎ) నటరత్నాలు బి) ఆంధ్ర నాటక రంగ చరిత్ర

సి) మొదటి రెండు డి) నవ్యాలోకం

**127.** **జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ?**

ఎ) టి. శాంతాదేవి బి) టి.శారదా దేవి సి) టి. విజయభారతి డి) టి. సీతాదేవి

**128.** **'అడవి జంతువుల ఆవేదన' పాఠం ఏ ప్రక్రియకు చెందినది?**

ఎ) నాటిక బి) ఏకాంకిక సి) కథానిక డి) గల్పిక

**129.** **జాతీయ బహుమతి పొందిన శాంతాదేవి రచనలు?**

ఎ) సరైన ఆహారం బి) మా ఊరంటే మాకిష్టం సి) ప్రకృతితో చెలగాటం డి) ఇవన్నీ

**130.** **వేదనాభరిత జీవితానుభవంతో మానవ జీవితాన్ని వ్యాఖ్యానించిన కవి?**

ఎ) గజ్జెల మల్లారెడ్డి బి) గుర్రం జాషువా సి) విద్వాన్ విశ్వం డి) కృష్ణ శాస్త్రి

**131.** **గుర్రం జాషువా బిరుదు?**

ఎ) కవి కోకిల బి) కవితా విశారద సి) నవయుగ కవిచక్రవర్తి డి) ఇవన్నీ

**132.** **గుర్రం జాషువా ఏ రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది?**

ఎ) ఫిరదౌసి బి) గబ్బిలం సి) క్రీస్తు చరిత్ర డి) ముంతాజ్ మహల్

**133.** **ఎవరి కవిత్వంలో దయ, సానుభూతి, కరుణ తొణికిసలాడుతాయి?**

ఎ) జాషువా బి) మల్లారెడ్డి సి) దాశరథి డి)నారాయణా చార్యులు

**134.** **ఎవరి జీవ కారుణ్య భావం జాషువా కవిత్వంలో కనిపిస్తుంది?**

ఎ) బుద్ధుడు బి) క్రీస్తు సి) గాంధీజీ డి) వీరందరూ

**135.** **శ్రీ శ్రీ నవ కవితకు పేరడీ?**

ఎ) దమ్మపదం బి) సరదా పాట సి) గిజిగాడు డి) ఇవన్నీ

136. పేరడీ ప్రక్రియకు ఆద్యుడు?

ఎ) జరుక్ శాస్త్రి బి) విశ్వనాథ సి) కృష్ణశాస్త్రి డి) శ్రీ శ్రీ

137. అతి ప్రాచీన ధార్మిక గ్రంథాల్లో ఒకటి?

ఎ) ధర్మగ్రంథం బి) దమ్మపదం సి) కొప్పర్రు డి) ఇవేవీ కావు

138. 'దమ్మపదం' ఏ భాషలో ఉంది?

ఎ) గ్రీకు బి) లాటిన్ సి) పాళీ డి) సంస్కృతం

139. 'దమ్మపదం' అనే అనువాద గేయ ఖండికను రచించింది?

ఎ) జరుక్ శాస్త్రి బి) గజ్జెల మల్లారెడ్డి సి) లియో టాల్‌స్టాయ్ డి) విద్వాన్ విశ్వం

140. సాహిత్య పరంగా చేసే వెక్కిరింత, సున్నితమైన హాస్యం, సుకుమారమైన చమత్కారం ముఖ్య లక్షణాలుగా గల ప్రక్రియ?

ఎ) గల్పిక బి) కథానిక సి) పీఠిక డి) పేరడీ

141. 'కోడి గుడ్డంత గోధుమ గింజ' పాఠ్యాంశాన్ని తెలుగులోకి అనువదించినది?

ఎ) మహీధర జగన్మోహన రావు బి) లియో టాల్‌స్టాయ్

సి) మొదటి ఇదరూ డి) మహీధర రామ్మోహన రావు

142. మహీధర జగన్మోహన రావు శాస్త్ర గ్రంథం?

ఎ) జనులు బి) మహాజనులు సి) మొదటి రెండు డి) యక్షప్రశ్నలు

143. వాడుక భాషను సమర్థించి తెలుగు నుడికారంతో రచనలు చేసిన కవి?

ఎ) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి బి) శ్రీపాద గోపాలకృష్ణ మూర్తి

సి) విద్వాన్ విశ్వం డి) వీరందరూ

144. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి నవల?

ఎ) మిథునానురాగం బి) రక్షాబంధనం సి) మొదటి రెండు డి) కలుపు మొక్కలు

145. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి కథలు?

ఎ) వడ్ల గింజలు బి) కీలెరిగిన వాత సి) అరికాళ్ల కింద మంటలు డి) ఇవన్నీ

146. కిందివాటిలో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి నాటకం కానిది?

ఎ) రాజ రాజు బి) స్మశానవాటిక సి) కలం పోటు డి) ప్రేమపాశం

147. రాయలసీమ జీవనగతికి అద్దం పట్టిన కవి?

ఎ) విద్వాన్ విశ్వం బి) మల్లారెడ్డి

సి) చంద్రశేఖర రెడ్డి డి) త్రిపురనేని గోపీచంద్

148. విజ్ఞానచంద్రిక గ్రంథమండలి స్థాపకుడు?

ఎ) విద్వాన్ విశ్వం	బి) చేకూరి రామారావు
సి) కొమర్రాజు లక్ష్మణరావు	డి) గోపీచంద్

149. కిందివాటిలో విద్వాన్ విశ్వం రచన కానిది?
ఎ) విరికన్నె బి) పెన్నేటి పాట సి) నా హృదయం డి) మార్గదర్శి

150. విద్వాన్ విశ్వం ఏ పత్రికకు సంపాదకత్వం వహించారు?
ఎ) వనితా జ్యోతి బి) నవసాహిత్యమాల సి) బాలమిత్ర డి) ఆంధ్ర పత్రిక

151. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు పొందిన వారు?
ఎ) నండూరి రామ్మోహన్ రావు	బి) నార్ల వెంకటేశ్వర రావు
సి) విద్వాన్ విశ్వం	డి) త్రిపురనేని గోపీచంద్

152. 'ఆశ – నిరాశ' పాఠ్యభాగం ఏ కథనంలో ఉంది?
ఎ) ప్రథమ పురుష బి) మధ్యమ పురుష సి) అధమ పురుష డి) ఉత్తమ పురుష

153. నండూరి రామ్మోహన రావు రచన?
ఎ) విశ్వరూపం బి) నరావతారం సి) విశ్వదర్శనం డి) ఇవన్నీ

154. 'తుమ్మచెట్టు' పాఠ్యభాగం ఏ గ్రంథం నుంచి గ్రహించబడింది?
ఎ) యమపాశం	బి) మాకూ ఉన్నాయి స్వగతాలు
సి) మమకారం	డి) ధర్మవడ్డీ

155. త్రిపురనేని గోపీచంద్ కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును తెచ్చిపెట్టిన రచన?
ఎ) అసమర్థుని జీవయాత్ర	బి) పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా
సి) తండ్రులు – కొడుకులు	డి) పోస్టు చేయని ఉత్తరాలు

156. 'గోపీచంద్' తన తండ్రికి అంకితమిచ్చిన రచన?
ఎ) అసమర్థుని జీవయాత్ర	బి) స్వయంకృతం
సి) ధర్మవడ్డీ	డి) ఇవన్నీ

157. 'చేకూరి రామారావు' పొట్టిపేరు?
ఎ) రామారావు బి) చేకూరి సి) మొదటి రెండూ డి) చేరా

158. మరోసారి గిడుగు రామమూర్తి గ్రంథానికి పీఠిక రాసినది?
ఎ) యస్వీ రామారావు	బి) చేకూరి రామారావు
సి) విద్వాన్ విశ్వం	డి) నార్ల వెంకటేశ్వర రావు

159. చేకూరి రామారావు రచన ఏది?
ఎ) తెలుగు వాక్యం బి) తెలుగు వెలుగులు సి) మొదటి రెండూ డి) బుడత కీచు

160. నార్ల వెంకటేశ్వర రావు రచించిన 'నాయకత్వం' ఏ ప్రక్రియకు చెందినది?
ఎ) కథానిక బి) ప్రసంగ వ్యాసం సి) సంపాదకీయ వ్యాసం డి) పీఠిక

161. నార్ల వెంకటేశ్వర రావు  వ్యాస సంకలనం?

ఎ) మాటామంతి   బి) పిచ్చాపాటి   సి) కదంబం   డి) ఇవన్నీ

162. అల్లంరాజు రంగసాయి కవి రచించిన శతకం?

ఎ) రఘురామ శతకం   బి) మాధవ శతకం   సి) మొదటి రెండు   డి) మహాత్మ శతకం

163. మహాత్ముని ఆస్థాన కవి అనిపించుకున్నది?

ఎ) తుమ్మల సీతారామమూర్తి చౌదరి   బి) పుట్టపర్తి నారాయణా చార్యులు

సి) దాశరథి కృష్ణమాచార్యులు   డి) రవీంద్రనాథ టాగూర్

164. తుమ్మల సీతారామ మూర్తి చౌదరి బిరుదు?

ఎ) తెలుగు లెంక   బి) అభినవ తిక్కన   సి) మొదటి రెండూ   డి) గద్యతిక్కన

165. తుమ్మల సీతారామ మూర్తి చౌదరి గాంధీజీ 'ఆత్మకథ'ను ఏ కావ్యంగా రాశారు?

ఎ) గద్యకావ్యం   బి) పద్యకావ్యం   సి) గేయ కవిత   డి) ఇవన్నీ

166. 'సరస్వతి పుత్రడు' అనే బిరుదుగల కవి?

ఎ) పుట్టపర్తి నారాయణా చార్యులు   బి) సి.నారాయణరెడ్డి

సి) తుమ్మల సీతారామమూర్తి చౌదరి   డి) త్రిపుర నేని రామస్వామి

167. సీతారామమూర్తి చౌదరి నాట్య సంకేతాల సమ్మేళనం?

ఎ) మేఘదూతం   బి) పండరి భాగవతం   సి) మొదటిరెండు   డి) శివతాండవం

168. కింది వాటిలో పుట్టపర్తి నారాయణా చార్యులు  రచన కానిది?

ఎ) పండరి భాగవతం   బి) జనప్రియ రామాయణం

సి) చంపూభారతం   డి) షాజీ

169. రవీంద్రనాథ్ టాగూర్‌కు  నోబెల్ బహుమానం తెచ్చిపెట్టిన రచన?

ఎ) గీతాంజలి   బి) జాతీయాగీతం   సి) గోరా   డి) ఇవన్నీ

170. రవీంద్రుని బిరుదు?

ఎ) విశ్వకవి   బి) గురుదేవ్   సి)మొదటి రెండు డి) విశ్వభారత

171. గీతాంజలిని తెలుగులోకి అనువదించినది ?

ఎ) నారాయణా చార్యులు   బి) చలం   సి) దాశరథి   డి) శ్రీ శ్రీ

172. కింది వాటిలో చలం రచన కానిది?

ఎ) మైదానం   బి) దైవమిచ్చిన భార్య   సి) అమీనా   డి) గోరా

173. 'మహెజబీన్'  కవితల సంకలనం?

ఎ) ఆకురాలు కాలం   బి) బంగారు బాట

సి) మొదటి రెండు   డి) ప్రకృతితో చెలగాటం

174. 'బొండుమల్లెలు' ఏ ప్రక్రియకు చెందినది?

ఎ) వార్తా వ్యాఖ్య బి) కథానిక సి) గల్పిక డి) నవల

175. కింది రచనల్లో చాగంటి సోమయాజి రచన?

ఎ) పరబ్రహ్మం బి) దుమ్ములగొండి సి) కుక్కుటేశ్వరం డి) ఇవన్నీ

176. పరిమాణంలో కథానిక కంటే చిన్నది?

ఎ) కథ బి) నాటిక సి) గల్పిక డి) పీఠకి

177. 'అంపకాలు' అనే గల్పిక రచయిత ?

ఎ) అయ్యగారి వీరభద్ర రావు బి) రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ

సి) కొడవటిగంటి కుటుంబరావు డి) చాగంటి సోమయాజులు

178. కొడవటిగంటి కుటుంబరావు రచనల్లో ప్రముఖ నవల?

ఎ) అరుణ బి) చదువు సి) వాయులీనం డి) ఇవన్నీ

179. ఆధునిక వచన రచనకు పట్టుగొమ్మ అని ఎవరిని అంటారు?

ఎ) దాశరథి బి) వీరభద్రరావు సి) కుటుంబ రావు డి) అనంత కృష్ణ శర్మ

180. కిందివాటిలో కుటుంబ రావు రచన ?

ఎ) అరుణోదయం బి) ఎండమావులు సి) ప్రేమించిన మనిషి డి) ఇవన్నీ

181. అయ్యగారి వీరభద్రరావు కలంపేరు?

ఎ) కౌండిన్య బి) అరుణశ్రీ సి) కౌసల్య డి) ఇవేవీ కావు

182. కిందివాటిలో అయ్యగారి వీరభద్రరావు రచన కానిది?

ఎ) నీడలేని మనిషి బి) బతుకు భయం సి) నిరుద్యోగి డి) దయ్యాల కొంప

183. 'చేనేత దృక్పథం' ఏ ప్రక్రియకు చెందినది?

ఎ) వార్తా వ్యాఖ్య బి) పీఠిక సి) సాహిత్య విమర్శ వ్యాసం డి) అనువాద కవిత

184. గోవిందుని రామశాస్త్రి ఏ పత్రికకు సంపాదకుడు?

ఎ) నవ్య సాహిత్య మాల బి) ఆనంద వీణ

సి) తెలుగు స్వతంత్ర డి) వినాయకుడి వీణ

185. గోవిందుని రామశాస్త్రి ఏ పత్రికలో 'వినాయకుని వీణ' పేరుతో శీర్షికను నిర్వహించారు?

ఎ) ఆనంద వీణ బి) స్వతంత్ర సి) మొదటి రెండూ డి) తెలుగు స్వతంత్ర

186. గ్రంథాన్ని, గ్రంథ నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, రచయిత గానీ, మరొకరు గానీ రాసే పరిచయ వాక్యాలే?

ఎ) పీఠిక బి) వార్తా వ్యాఖ్య సి) గల్పిక డి) కథానిక

187. వదరుబోతు గ్రంథానికి పీఠికను రాసిన వారు?

ఎ) గోరా శాస్త్రి బి) రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ

సి) వీరభద్ర రావు డి) కుటుంబ రావు

188. రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ ఉత్తమ విమర్శ గ్రంథం?

ఎ) వదరుబోతు | బి) గాథా సప్తశతి ఆంధ్రీకరణ
సి) వేమన | డి) ఇవన్నీ

189. స్థానం నరసింహా రావు రచన?

ఎ) నటస్థానం | బి) నటరత్నాలు | సి) నాటకరంగ చరిత్ర | డి) కాంతం కథలు

190. స్థానం నరసింహారావు మొట్టమొదటి సారి ధరించిన స్త్రీ పాత్ర?

ఎ) మీరా బాయి | బి) రోషనార | సి) మంజువాణి | డి) చంద్రవతి

191. స్వాతంత్ర సమరయోధురాలుగా భారత ప్రభుత్వం నుంచి తామ్రపత్రం అందుకొన్నవారు?

ఎ) ఉన్నవ లక్ష్మీబాయమ్మ | బి) సంఘం లక్ష్మీబాయి
సి) దువ్వూరు సుబ్బమ్మ | డి) శాంతా దేవి

192. సంగం లక్ష్మీబాయి ఎవరి ప్రోత్సాహంతో చదివింది?

ఎ) ఉన్నవ లక్ష్మీనారాయణ | బి) సంగం సీతారామయ్య
సి) మాడపాటి హనుమంతరావు | డి) సంగం లక్ష్మీబాయి తండ్రి

193. దిన పత్రికల్లో తొలిసారి వ్యావహారిక భాషను ప్రవేశపెట్టినది?

ఎ) రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ | బి) తాపీ ధర్మారావు
సి) నార్ల వెంకటేశ్వర రావు | డి) నండూరి రామ్మోహన రావు

194. కిందివాటిలో తాపీ ధర్మారావు రచన?

ఎ) ఇనుప కచ్చడాలు | బి) సాహిత్య మొర్మరాలు
సి) దేవాలయాలపై బూతుబొమ్మలెందుకు | డి) ఇవన్నీ

195. తాపీ ధర్మారావు విజయ విలాస ప్రబంధానికి రాసిన హృదయోల్లాస వ్యాఖ్యానానికి ఏ బహుమతి లభించింది?

ఎ) ఉత్తమ విమర్శ | బి) రాష్ట్ర సాహిత్య అకాడమీ
సి) కేంద్ర సాహిత్య అకాడమీ | డి) ఉత్తమ అనువాద......

196. 'బాబాసాహెబ్ అంబేడ్కర్' జీవిత చరిత్రను రాసిన వారు?

ఎ) బోయి విజయభారతి | బి) బోయి జంగయ్య
సి) బోయి శాంతాదేవి | డి) వీరందరూ

**జవాబులు**

1) బి 2) సి 3) బి 4) ఎ 5) ఎ 6) డి 7) సి 8) బి 9) సి 10) డి11) సి12) ఎ13) సి14) డి 15) బి16) బి17) ఎ18) ఎ19) డి20) బి21) ఎ22) సి23) డి24) డి25) ఎ26) బి27) సి28) డి 29) ఎ30) సి31) డి32) సి33) బి34) ఎ35) సి36) డి37) డి38) బి39) ఎ40) ఎ41) సి42) డి43)బి 44) ఎ45) సి46) డి47) బి48) ఎ49) డి50) డి51) బి52) సి53) ఎ54) సి55) బి56) ఎ57) ఎ58) సి 59) డి60) బి61) డి62) సి63) ఎ64) సి65) డి66) బి67) బి68) ఎ69) బి70) డి71) ఎ72) డి73) సి 74) బి75) బి76) ఎ77) సి78) సి79) బి80) ఎ81) డి82) బి83) సి84) బి 85) ఎ 86) ఎ 87) డి 88) డి89) బి90) ఎ91) సి92) బి93) సి94) ఎ95) ఎ96) డి97) బి98) సి99) ఎ100) సి 101) డి 102) బి103) బి 104) ఎ 105) డి 106) ఎ 107) సి 108) బి 109) డి 110) ఎ111) సి 112) డి 113) డి 114) బి 115) డి 116) సి 117) ఎ 118) సి119) డి 120) బి 121) బి 122) ఎ 123) సి 124) బి 125) బి 126) సి127) ఎ 128) ఎ 129) డి 130) బి 131) డి 132) సి 133) ఎ 134) డి135) బి 136) ఎ 137) బి 138) సి 139) బి 140) బి 141) ఎ 142) డి143) ఎ 144) సి 145) డి 146) బి 147) ఎ 148) సి 149) డి 150) బి151) ఎ 152) డి 153) డి 154) బి 155) బి 156) ఎ 157) డి 158) బి159) సి 160) సి 161) డి 162) సి 163) ఎ 164) సి 165) బి 166) ఎ167) డి 168) సి 169) ఎ 170) సి 171) బి 172) డి 173) ఎ 174) బి175) డి 176) సి 177) సి 178) బి 179) సి 180) డి 181) ఎ 182) బి183) ఎ 184) సి 185) సి 186) ఎ 187) బి 188) సి 189) ఎ 190) డి191) బి 192) సి 193) బి 194) డి 195) సి 196) ఎ

# ప్రబంధ యుగం లేదా రాయల యుగం

85. ఏ కాలాన్ని ప్రబంధ యుగంగా పరిగణిస్తారు?

జ. **(16వ శతాబ్ది)**

86. ప్రబంధమంటే?

జ. **('ప్రబధ్యతే ఇతిప్రబంధమ్' ప్రకృష్టమైన రచనాబంధం కలది ప్రబంధం)**

87. తెలుగులో తొలి ప్రబంధం?

జ. **(పెద్దన – మనుచరిత్ర)**

88. మనుచరిత్రకు మరో పేరు?

జ. **(స్వారోచిష మనుసంభవం)**

89. మనుచరిత్ర ఇతివృత్తానికి మూలం?

జ. **(మార్కండేయ పురాణంలో వరూధినీ ప్రవరుల కథ)**

90. ఆంధ్ర కవితా పితామహుడు?

జ. **(అల్లసాని పెద్దన)**

91. పారిజాతాపహరణ కర్త?

జ. **(నంది తిమ్మన)**

92. అష్టదిగ్గజ కవుల్లో అరణపు కవి?

జ. **(నంది తిమ్మన)**

93. శ్లేషప్రధానమైన ప్రబంధం?

జ. **(రామరాజ భూషణుని వసుచరిత్ర)**

94. ఎ) కళాపూర్ణోదయ కర్త?

జ. **(పింగళి సూరన)**

బి) కాళహస్తీశ్వర శతక కర్త?

జ. **(ధూర్జటి)**

95. తెలుగులో తొలి వ్యర్థికావ్యం?

జ. **(రాఘవ పాండవీయం – పింగళి సూరన)**

96. శ్రీకృష్ణ దేవరాయలు రాసిన ప్రసిద్ధ ప్రబంధం?

జ. **(ఆముక్త మాల్యద)**

97. శ్రీకృష్ణ దేవరాయల వారి బిరుదులు?

జ. **(ఆంధ్రభోజుడు, సాహితీ సమరాంగణా సార్వభౌముడు)**

98. రాయలవారు సాహితీ గోష్ఠ నిర్వహించే భవనం?

జ. **(భువన విజయం)**

99. రాయలవారు నివసించే భవనం?

జ. **(మలయకూటం)**

100. పాండురంగ మహాత్మ్యం కర్త?

జ. **(తెనాలి రామకృష్ణుడు)**

101. 'వికటకవి' బిరుదున్న కవి?

జ. **(తెనాలి రామకృష్ణుడు)**

102. కవికర్ణ రసాయనకర్త?

జ. **(సంకుసాల నృసింహకవి)**

103. రాధామాధవ కవిగా ప్రసిద్ధుడు?

జ. **(చింతలపూడి యెల్లనార్యుడు)**

104. రాజశేఖర చరిత్ర ప్రబంధకర్త?

జ. **(మాదయగారి మల్లన)**

105. రామాభ్యుదయం కర్త?

జ. **(అమ్యలరాజు రామభద్రుడు)**

106. తెలుగులో తొలి యక్షగానం?

జ. **(సుగ్రీవ విజయం – కందుకూరి రుద్రకవి)**

107. యక్షగానమంటే?

జ. **(సంగీత సాహిత్య నాట్య విలసితమైన ఆంధ్రతాముద్ర గల స్వతంత్ర ప్రక్రియ)**

108. ఏ కాలాన్ని నాయక రాజుల యుగంగా పరిగణిస్తారు?

జ. **(18వ శతాబ్ది)**

109. వాల్మీకి చరిత్ర గ్రంథకర్త?

జ. **(రఘునాధ నాయకుడు)**

110. రఘునాధాభ్యుదయకర్త?

జ. **(విజయరాఘువ నాయకుడు)**

111. రంగాజమ్మ ఎవరి ఆస్థాన కవయిత్రి?

జ. **(విజయ రాఘువ నాయకుడు)**

112. రాధికాస్వాంతనం రచయిత్రి?

జ. **(ముద్దుపళని)**

113. విజయ విలాసం గ్రంథకర్త?

జ. **(చేమకూరి వేంకట కవి)**

114. అహల్యా సంక్రందనం గ్రంథకర్త?

జ. **(సముఖం వేంకట కృష్ణుడు)**

115. తెలుగు సాహిత్యంలో నిషిద్ధ కావ్యాలు?

జ. **(రాధికా స్వాంతనం, అహల్యా సంక్రదనం)**

116. నాయక రాజుల కాలానికి మరోపేరు?

జ. **(దక్షిణాంధ్ర యుగం)**

117. దక్షిణాంధ్ర యుగాన్ని విమర్శకులు ఏమన్నారు?

జ. **(క్షీణయుగం)**

118. కేయూరబాహు చరిత్రకర్త

జ. **(మంచన)**

## ఆధునిక యుగం: (19, 20 శతాబ్దాలు)

ఆధునిక యుగంలో జాతీయోద్యమం ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేసింది. స్వాతంత్ర్య కాంక్షతో ప్రారంభమైన జాతీయోద్యమంలో సంస్కరణోద్యమం, గ్రంథాలయోద్యమం, అక్షరాస్యతా ఉద్యమం మొదలైనవి భాగాలయ్యాయి. ఈ ఉద్యమాల ప్రభావం రచయితల ఆలోచన విధానాల్లో మార్పు తెచ్చింది. కందుకూరి వీరేశలింగం సంస్కరణోద్యమాలకు స్పందించి రచనలు చేశాడు. వితంతు వివాహాల నిర్వహణ, స్త్రీవిద్య మొదలైన సంస్కరణలతో తెలుగు జాతి వైతాళికుడయ్యాడు. తెలుగు సాహిత్యంలో నవల, జీవిత చరిత్ర, స్వీయ చరిత్ర, ఆంధ్రకవుల చరిత్ర, ప్రహసనం వంటి ప్రక్రియలకు శ్రీకారం చుట్టాడు.

1. తెలుగులో తొలి నవలగా దేనిని గుర్తించారు?

జ. **(కందుకూరి వీరేశలింగం – రాజశేఖర చరిత్ర 1878)**

2. రాజశేఖర చరిత్రకు మరోపేరు?

జ. **(వివేక చంద్రిక)**

3. గద్యతిక్కన బిరుదున్న కవి?

జ. **(కందుకూరి వీరేశలింగం)**

4. తెలుగులో నవల ఏ ప్రభావంతో వచ్చింది?

జ. **(పాశ్చాత్యుల NOVEL)**

5. వీరేశలింగం గారు రాసిన వ్యంగ్య రచన?

జ. **(సత్యరాజా పూర్వదేశ యాత్రలు)**

6. తెలుగులో అష్టావధాన శతావధాన ప్రక్రియలకు రూపకల్పన చేసిన కవులు?

జ. **(తిరుపతి వేంకట కవులు)**

7. పాండవోద్యోగ నాటక కర్తలు?

జ. **(తిరుపతి వేంకట కవులు)**

8. తిరుపతి వేంకట కవుల పూర్తి పేర్లు?

జ. **(దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి)**

9. ఆధునిక కవిత్వంలో ప్రసిద్ధులైన జంటకవులు?

జ. **(తిరుపతి వేంకట కవులు)**

10. వ్యావహారిక భాషా ఉద్యమ నిర్మాత?

జ. **(గిడుగు రామ్మూర్తి పంతులు)**

11. తెలుగులో తొలి నాటకం?

జ. **(మంజరీ మధుకరీయం 1866 – కోరాడ రామచంద్ర శాస్త్రి)**

12. సామాజిక స్పృహతో కన్యాశుల్క నాటకం రాసిన రచయిత?

జ. **(గురజాడ అప్పారావు)**

13. ముత్యాల సరాలు గేయ ఛందస్సుకు రూపకల్పన చేసిన కవి?

జ. **(గురజాడ అప్పారావు)**

14. గురజాడ ప్రసిద్ధ గేయ ఖండికలు?

జ. **(దేశభక్తి, పూర్ణమ్మ)**

15. తెలుగులో తొలి కథానిక రచయిత?

జ. **(గురజాడ అప్పారావు – దిద్దుబాటు)**

16. ఆధునిక యుగకర్తగా విమర్శకులు పేర్కొన్న రచయిత?

జ. **(గురజాడ అప్పారావు)**

17. తృణకంకణం ఖండకావ్య రచయిత?

జ. **(రాయప్రోలు సుబ్బారావు)**

18. 'ఏ దేశమేగినా ఎందుకాలిడినా' దేశభక్త ఖండిక రచయిత?

జ. **(రాయప్రోలు)**

19. భావకవితా ఉద్యమ నాయకుడిగా ప్రసిద్ధమైన కవి?

జ. **(దేవులపల్లి కృష్ణశాస్త్రి)**

20. దేవులపల్లి ప్రసిద్ధమైన రచనలు?

జ. **(కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసము)**

21. తెలుగులో తొలి జ్ఞానపీఠ గ్రహీత?

జ. **(కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ – శ్రీమద్రామాయణ కల్పవృక్షం)**

22. వేయి పడగలు నవలా రచయిత?

జ. **(విశ్వనాథ సత్యనారాయణ)**

23. ఆంధ్రమిల్టన్ బిరుదున్న కవి?

జ. **(చిలకమర్తి లక్ష్మీనరసింహం)**

24. చిలకమర్తి ప్రసిద్ధమైన రచనలు?

జ. **(గణపతి (నవల), గమోపాఖ్యానం (నాటకం))**

25. ముసలమ్మ మరణం కావ్య రచయిత?

జ. **(కట్టమంచి రామలింగారెడ్డి)**

26. తెలుగులో తొలివిమర్శ గ్రంథం?

జ. **(కవిత్వ తత్త్వ విచారం – కట్టమంచి రామలింగారెడ్డి)**

27. అభ్యుదయ కవితా యుగకర్త?

జ. **(శ్రీశ్రీ)**

28. శ్రీశ్రీ పూర్తిపేరు?

జ. **(శ్రీరంగం శ్రీనివాసరావు)**

29. శ్రీశ్రీ రాసిన ప్రసిద్ధ అభ్యుదయ ఖండకావ్యం?

జ. **(మహాప్రస్థానం)**

30. విప్లవ కవిగా మారిన శ్రీశ్రీ రాసిన ప్రసిద్ధ ఖండకావ్యం?

జ. **(మరో ప్రస్థానం)**

31. నయాగరా కవితా సంపుటి కర్తలు?

జ. **(పిబ్బారి సుబ్రహ్మణ్యం, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు)**

32. మహేంద్రోదయ కావ్యకర్త?

జ. **(దాశరథి)**

33. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ'గా కీర్తించిన కవి?

జ. **(దాశరథి)**

34. తెలుగులో రెండవ జ్ఞానపీఠ బహుమతి గ్రహీత?

జ. **(డా॥ సి. నారాయణ రెడ్డి – విశ్వంభర)**

35. స్వేచ్ఛ నవలా రచయిత్రి?

జ. **(ఓల్గా)**

36. పంచమవేదం దళిత కవితా సంపుటి కర్త?

జ. **(సతీష్ చందర్)**

37. నల్లద్రాక్ష పందిరి గ్రంథకర్త?

జ. (డా॥ ఎండ్లూరి సుధాకర్)

38. 'నీలి మేఘాలు' కవితా సంపుటి ఏ ఉద్యమానికి సంబంధించింది?

జ. (స్త్రీవాద కవితా ఉద్యమం)

39. నగరంలో వాన? **కుందుర్తి వచనా కవితా సంపుటి.**

కుందుర్తి వచనా కవితా సంపుటి

40. అమృతం కురిసిన రాత్రి?

జ. **(దేవరకొండ బాలగంగాధర తిలక్)**

41. ఆంధ్రనాటక రంగ చరిత్ర రచయిత?

జ. **మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి**

42. 'బుడుగు' రచయిత?

జ. **(ముళ్లపూడి వేంకట రమణ)**

43. 'గౌతమీ కోకిల' బిరుదున్న కవి?

జ. **(వేదుల సత్యనారాయణ శాస్త్రి)**

44. 'దీపావళి' కవితా సంపుటి కర్త?

జ. **(వేదుల సత్యనారాయణ శాస్త్రి)**

45. 'ఎచ్చరక' కథా సంపుటి రచయిత?

జ. **(బోయ జంగయ్య)**

46. 'జాతర' నవలా రచయిత?

జ. **(బోయ జంగయ్య)**

47. 'కాంతం' కథలు రచయిత?

జ. **(మునిమాణిక్యం నరసింహారావు)**

48. 'సాక్షి' వ్యాస సంపుటి రచయిత?

జ. **(పానుగంటి లక్ష్మీనరసింహారావు)**

49. 'రసోల్లాసంచిక కర్మ' గ్రంథ రచయిత?

జ. **(ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం)**

50. ద్రౌపది నవలా రచయిత?

జ. **(పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్)**

**సాహిత్య ప్రక్రియలు: స్థూలంగా**

1. పద్య ప్రక్రియలు,

2. గద్య ప్రక్రియలుగా వర్గీకరించి పరిశీలించవచ్చు.

## పద్య ప్రక్రియలు

1. **ఇతిహాసం:** 'ఇతిహా అస్మిన్ అస్తీతి ఇతిహాసః' ఈ విధంగా జరిగిందని తెలిపేది ఇతిహాసం దేవాసురుల యుద్ధం, కర్మఫలానుభవం గురించి చెప్పేది ఇతిహాసం. ఉదాహరణ రామాయణ, మహాభారతాదులు.

2. **పురాణం:**

   'పురానమపి పురాణమ్': ప్రాచీనమైనా కొత్తగా అనిపించే కథనం పురాణం. సర్గం – ప్రతిసర్గం – వంశం – మన్వంతరం – వంశానుచరితం వంటి పంచలక్షణాలతో కూడింది. ఉదా।। పోతన భాగవతం.

3. **కావ్యం:**

   'కవిఃకర్మమ్ కావ్యమ్' – కవిచేత చేయబడింది కావ్యం. అలంకారికులు విభిన్న నిర్వచనాలు చెప్పారు. ''రమణీర్ధ ప్రతిపాదక శబ్దః కావ్యమ్'' (జగన్నాధ పండిత రాయలు) – రమణీయమైన అర్థాన్ని ప్రతిపాదించే శబ్ద సముదాయమే కావ్యమనే అర్థం ఆమోదయోగ్యం. ప్రాచీన సాహిత్యంలో శ్రీనాథుని కాశీ ఖండం – భీమఖండం – హరవిలాసం వంటివి కావ్యాలు.

4. **ప్రబంధం:**

   ''ప్రబధ్యతే ఇతిప్రబంధః'' – ప్రకృష్టమైన రచనాబంధం కలది ప్రబంధం. ప్రబంధం కావ్యం సమానార్థకాలుగా కొందరు కవులు ప్రయోగించారు. సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే స్వల్ప భేదం ఉంది. **ఉదా.** ప్రబంధ యుగంలో వచ్చిన అష్టదిగ్గజ కవులు రచనలన్నీ ప్రబంధాలే మనుచరిత్ర, వసుచరిత్ర, కళా పూర్ణోదయం మొదలైనవి.

5. **'శతకం'** శత సంఖ్యాధిక పద్య సంఖ్యగలది శతకం. 101,108,116 పద్యాల సంఖ్యానియమం కలది శతకం. పద్యం చివర పదనియమం లేదా పాదనియమం విధిగా మకుటంగా ఉంటుంది. తెలుగు సాహిత్యంలో శతకాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. సుమతీ! భాస్కరా! వంటివి పద మకుటంతో ఉన్న శతకాలు. విశ్వదాభిరామ వినురవేమ! వంటివి పాదమకుటం గల శతకాలు.

6. **ఉదాహరణ కావ్యం**

   దేశీయ పద్ధతికి చెందిన లఘుకావ్యం. ఇందులో మార్గ దేశీయ పద్ధతులు రెండింటి సమ్మేళన ప్రక్రియ. ఎనిమిది విభక్తుల్లో ఒక్కోవిభక్తికి దేశీయ పద్ధతికి చెందిన ఒక ప్రణాళిక, ఒక ఉత్కళిక ఉంటాయి. మార్గ పద్ధతికి చెందిన ఒక వృత్తపద్యం ఉంటుంది. సార్వవిభక్తికంగా ఒక పద్యం ఉంటుంది. తెలుగులో ఉదాహరణ ప్రక్రియకు ఆద్యుడు పాల్కురికి సోమన. అతడి బసవోదాహరణం తొలి ఉదాహరణ కావ్యం. ఆధునికుల్లో విశ్వనాధ సత్యనారాయణ గారి గోపాలోదాహరణం, నాగేశ్వరోదాహరణం ప్రసిద్ధాలు.

7. **యక్షగానం**

తెలుగు సాహిత్యంలో ఆంధ్రతా ముద్ర గల స్వతంత్రప్రక్రియ యక్షగానం, సంగీత సాహిత్య, నాట్యకళల త్రివేణీ సంగమం.

యక్షగానమంటే 'యక్షుల పాట' అని అర్థం. పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్రలో యక్షగాన ప్రస్తావన ఉంది. తెలుగులో తొలి యక్షగానం కందుకూరి రుద్ర కవి రాసిన 'సుగ్రీవ విజయం'.

8. **జానపద సాహిత్యం.**

జానపదమంటే పల్లెప్రాంతం. పల్లెప్రాంతాల్లో నిరక్షరాస్యులైన జనపదులు పనిపాటల్లో, తీరక సమయాల్లో ఉత్సాహంతో పాడుకొనే పాటలు జానపద సాహిత్యం. ఇది మౌఖికరూపంలో ఉండే గేయ సాహిత్యం. పురాతన కాలంనుండి శిష్ట సాహిత్యం కన్నా ముందుగా జానపద సాహిత్యం ఉంది. నేడు జానపద సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. ఊర్మిళాదేవి నిద్ర, లక్ష్మణ దేవరనవ్వు, కాశీమజిలీ కథలు మొదలైనవి. జానపద సాహిత్యానికి సంబంధించినవే.

## గద్య ప్రక్రియలు.

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో గద్య ప్రక్రియలు విశేషంగా వచ్చాయి. ఆధునిక యుగమంతా గద్య ప్రక్రియల మయం.

1. **నవల**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలో ప్రవేశించి విస్తారంగా అభివృద్ధి చెందిన ప్రక్రియ. తెలుగులో కందుకూరి వీరేశలింగం గారి రాజశేఖర చరిత్రకు (1878) పీఠిక రాస్తూ కాశీభొట్ల బ్రహ్మయ్య శాస్త్రి 'నవల' అనే నామకరణం చేశారు. నరహరిశెట్టి గోపాలక్రిష్ణమ శెట్టి రాసిన శ్రీరంగ రాజచరిత్ర (1872) కన్నా రాజశేఖర చరిత్ర ముందుగా అచ్చయినందున విమర్శకులు దీనినే తొలి నవలగా గుర్తించారు.

2. **కథానిక**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగులో ప్రవేశించి గొప్పగా అభివృద్ధి చెందిన ప్రక్రియ కథానిక. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి తొలిసారిగా చిన్నకథకు ''కథానిక'' అని నామకరణం చేశారు. తెలుగులో గురజాడ అప్పారావు రాసిన 'దిద్దుబాటు' తొలి కథానిక.

3. **నాటకం**

తెలుగులో నాటక ప్రక్రియ చాల ఆలస్యంగా వచ్చింది. వచన రచన పట్ల నిరాదరణే దీనికి కారణం. తెలుగులో తొలి నాటకం కోదాడ రామచంద్రశాస్త్రి రాసిన 'మంజరీ మధుకరీయం' (1866) గురజాడ వారి కన్యాశుల్కం తొలి సాంఘిక నాటకం.

4. **నాటిక.**

నాటకం కంటే పరిమాణంలో చిన్నది. దీనికి సమానార్థకాలుగా 'ఏకాంక' పదాన్ని వాడుతున్నారు.

తెలుగులో పి.వి.రాజమన్నారు రాసిన 'తప్పెవరిది?' తొలి నాటికగా విమర్శకులు గుర్తించారు.

5. **వ్యాసం**

ఆంగ్లంలో ''ఎస్సే''అనే పదానికి సమానార్థకం 'వ్యాసం'. వ్యాసం అంటే 'విస్తరించు' 'విశేషంగా గ్రహించు' అనే అర్థాలున్నాయి. వ్యాసానికి ప్రధానంగా 1. ప్రారంభం 2. విషయ వివరణ 3. ముగింపు మూడు ముఖ్యాంశాలుంటాయి. తెలుగులో తొలివ్యాస సంకలనంగా సాహినేని ముద్దు నరసింహ నాయుడు రాసిన 'హిత సూచిని'గా విమర్శకులు గుర్తించారు.

6. **యాత్రా చరిత్ర**

యాత్రకు వెళ్లిన వ్యక్తి తన అనుభవాలను, పర్యాటక ప్రదేశంలో విశేషాలను మనోహరంగా వర్ణించి రాయడం 'యాత్రా చరిత్ర' తెలుగులో తొలి యాత్రా చరిత్రగా ఏనుగుల వీర స్వామయ్య కాశీ యాత్ర చరిత్రను విమర్శకులు పేర్కొన్నారు. ఆధునికులు చాలా మంది తమ పర్యటన అనుభవాలను ఆసక్తి కరంగా యాత్రా చరిత్రలుగా రాసుకొన్నారు. నాయని కృష్ణకుమారి 'కాశ్మీర దీప కళిక' వంటివి ముఖ్యమైనవి.

7. **జీవిత చరిత్ర**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగులో వచ్చిన ప్రక్రియల్లో జీవిత చరిత్ర ఒకటి. జాతిని సాంఘికంగా లేదా ఆర్థికంగా, రాజకీయంగా ప్రభావితం చేసిన వ్యక్తి చరిత్ర పరితలకు ఆరాధ్య గ్రంథమవుతుంది. నెహ్రూ జీవిత చరిత్ర, గాంధీ జీవిత చరిత్ర, ఆంధ్రకేసరి జీవిత చరిత్రలు ప్రసిద్ధమైనవి.

8. **స్వీయ చరిత్ర**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో వచ్చిన ప్రక్రియల్లో స్వీయ చరిత్ర ఒకటి మహోన్నతుడైన వ్యక్తి ఆత్మ విశ్వాసంతో తన అనుభవాలను జ్ఞాపకాలను రాసుకోవడం స్వీయ చరిత్ర. స్వీయ చరిత్రకారుడు అతిశయోక్తుల జోలికి వెళ్లకుండా సహజమైన సంఘటనలు చిత్రిస్తే అది పాఠకుల ఆదరణ పొందుతుంది. తెలుగులో తొలి స్వీయచరిత్ర కారుడు కందుకూరి వీరేశలింగం. ఆయన తరువాత ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, చిలకమర్తి మొదలైనవారు తమ స్వీయచరిత్రలు రాసుకొన్నారు. స్వీయచరిత్రకు మరోపేరు ఆత్మకథ.

9. **విమర్శ**

ఒక వ్యక్తి రచనలో మంచి చెడులను విభేదించి చెప్పేదే విమర్శ. పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగులో 'విమర్శ' వచ్చింది. తొలి విమర్శ గ్రంథం కట్టమంచి రామలింగా రెడ్డి గారి 'కవిత్వ తత్త్వ విచారం'గా విమర్శకులు గుర్తించారు. విశ్వవిద్యాలయ పరిశోధనలన్నీ విమర్శ గ్రంథాలు. ప్రస్తుతం విమర్శ 'విస్తృంగా' వ్యాప్తి చెందింది.

10. **వచన కవిత్వం**

ఛందస్సు, గణాలతో సంబంధం లేని భావుకతతో కూడిన కవిత్వం వచన కవిత్వం. ఆధునిక

యుగంలో ఎక్కువగా వస్తున్నది వచన కవిత్వం. వచన కవితాపితామహుడు కుందుర్తి ఆంజనేయులు

## ప్రాక్టీస్ బిట్స్

1. **కవుల ప్రాధాన్యాన్ని అనుసరించి యుగ విభజన చేసిన సాహిత్య చరిత్ర కారుడు?**

   ఎ) ఆరుద్ర బి) ఆచార్య పింగళి లక్ష్మీకాంతం

   సి) డా॥ దివాకర్ల వేంకటావధాని డి) డా॥ జి. నాగయ్య

2. **తెలుగులో తొలి గద్య శాసనం?**

   ఎ) అమరావతి శాసనం బి) అద్దంకి శాసనం

   సి) ఎర్ర గుడిపాడు శాసనం డి) బెజవాడ శాసనం

3. **నన్నయ రాసిన వ్యాకరణ గ్రంథం?**

   ఎ) బాల వ్యాకరణం బి) అప్ప కవీయం సి) సులక్షణ సారం డి) ఆంధ్ర శబ్ద చింతామణి

4. **తెలుగులో తొలి పద్య శాసనం?**

   ఎ) అద్దంకి పండ రంగని శాసనం బి)సాతులూరు శాసనం

   సి) గూడూరు శాసనం డి)కందుకూరు శాసనం

5. **నన్నయకు భారతాంధ్రీకరణలో సహకరించిన లేఖకుడు?**

   ఎ) గణపతి బి) నారాయణ భట్టు సి) బేతన భట్టు డి) గురునాధుడు

6. **తిక్కన మనుమ సిద్ధికి అంకితమిచ్చిన కావ్యం?**

   ఎ) భారతం బి) కృష్ణ శతకం సి) నిర్వచనోత్తర రామాయణం డి) విజయ సేనం

7. **మహ భారతానికున్న మరో పేరు?**

   ఎ) జయ బి) పురాణం సి) మత గ్రంథం డి) మహకావ్యం

8. **శివకవిత్రయంగా ప్రసిద్ధులు?**

   ఎ) నన్నయ - పాల్కురికి సోమన - నన్నెబోడుడు

   బి) తిక్కన - ఎఱ్ఱన - మల్లిఖార్జున పండితుడు

   సి) నన్నయ - తిక్కన - పాల్కురికి

   డి)నన్నెబోడుడు - పాల్కురికి - మల్లిఖార్జున పండితుడు

9. **మార్గదేశ కవితలను తొలిసారిగా ప్రయోగించిన కవి?**

   ఎ) నన్నయ బి) నన్నె బోడుడు సి) తిక్కన డి) పాల్కురికి

10. **తెలుగులో తొలి శతకం?**

    ఎ) సర్వేశ్వర శతకం బి) సుమతీ శతకం సి) వృషాధిప శతకం డి) భాస్కర శతకం

11. తిక్కన భారతాన్ని ఎవరికి ఆంకితమిచ్చాడు?

ఎ) మనుమసిద్ధి బి) కాకతీయ గణపతి దేవుడు

సి) భాస్కర మంత్రి డి) హరిహర నాథుడు

12. కేయూరబాహూ చరిత్ర కర్త?

ఎ) మారన బి) మంచన సి) కేతన డి) తిక్కన

13. తెలుగులో తొలి క్షేత్ర మహత్య కావ్యం

ఎ) భీమేశ్వర పురాణం బి) కాశీఖండం సి) నృసింహ పురాణం డి) హరివంశం

14. సూక్తి వైచిత్రి ఎవరి కవితా గుణం?

ఎ) నన్నయ బి) తిక్కన సి) పాల్కురికి డి) ఎర్రన

15. సంవిధాన చక్రవర్తి బిరుదున్న కవి

ఎ) నన్నె బోడుడు బి) నాచన సోమన సి) తిక్కన డి) పాల్కురికి

16. తెలుగులో తొలి ద్విపద రామాయణం?

ఎ) మొల్ల రామాయణం బి) భాస్కర రామాయణం

సి) రంగనాథ రామాయణం డి) ఉత్తర రామాయణం

17. శ్రీనాథుని గ్రంథాల్లో వీరగాధా కావ్యం?

ఎ) హరవిలాసం బి) కాశీఖండం సి) శివరాత్రి మహాత్యం డి) పలనాటి వీరచరిత్ర

18. శ్రీనాథుని గ్రంథాల్లో వీధిరూపకం?

ఎ) క్రీడాభిరామం బి) భీమేశ్వర పురాణం సి) శృంగార నైషధం డి) శాలివాహన సప్తశతి

19. పోతన భాగవతంలో ప్రసిద్ధమైన స్కంధం?

ఎ) సప్తమ స్కంధం బి) దశమ స్కంధం సి) పంచమ స్కంధం డి) ద్వాదశ స్కంధం

20. 'వాణి నా రాణి' అని సగర్వంగా పలికిన కవి?

ఎ) శ్రీనాథుడు బి) పోతన సి) పిల్లలమర్రి పినవీరభద్రుడు డి) అనంతామాత్యుడు

21. పోతన రాసిన దండకం?

ఎ) భోగినీ దండకం బి) లక్ష్మీస్తోత్రం సి) శివ దండకం డి) హరి దండకం

22. భోజరాజీయ గ్రంథకర్త?

ఎ) పిల్లలమర్రి పినవీరభద్రుడు బి) పోతన సి) నంది మల్లయ డి) అనంతామాత్యుడు

23. ''గోవ్యాఘ్ర సంవాదం'' కథ ఏ కావ్యంలోనిది?

ఎ) జైమినీ భారతం బి) భోజరాజీయం సి) దశకుమార చరిత్ర డి) కేయూరబాహు చరిత్ర

24. హరిశ్చంద్రోపాఖ్యాన కర్త?

ఎ) మారన బి) గౌరన సి) జక్కన డి) బయ్యన

25. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే' సంకీర్తన రచయిత?

ఎ) అన్నమయ్య బి) త్యాగయ్య సి) క్షేత్రయ్య డి) పురంగరదాసు

26. **పదకవితా పితామహుడు బిరుదున్న కవి?**

ఎ) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు బి) అన్నమాచార్యులు

సి) చిన తిరుమలాచార్యులు డి) క్షేత్రయ్య

27. **తాళ్లపాక తిమ్మక్క సుభద్రా కళ్యాణం ఏ కోవకు చెందింది?**

ఎ) పద్యకావ్యం బి) చంపూ కావ్యం సి) ద్విపద కావ్యం డి) గేయ కావ్యం

## ప్రబంధ యుగం (లేదా) రాయల యుగం

28. **ప్రబంధ యుగంగా ఏ కాలాన్ని పరిగణిస్తారు?**

ఎ) క్రీ.శ. 11వ శతాబ్ది బి) క్రీ.శ. 16వ శతాబ్ది

సి) క్రీ.శ. 12వ శతాబ్ది డి) క్రీ.శ. 13వ శతాబ్ది

29. **మనుచరిత్ర ప్రబంధ కర్త?**

ఎ) మారన బి) తిమ్మన సి) పెద్దన డి) సూరన

30. **అష్టదిగ్గజ కవుల్లో అరణపు కవి ఎవరు?**

ఎ) నంది తిమ్మన బి) తెనాలి రామకృష్ణుడు సి) పెద్దన డి) పింగళి సూరన

31. **కళాపూర్ణోదయ కర్త?**

ఎ) మాదయగారి మల్లన బి) పింగళి సూరన సి) అయ్యలరాజు రామభద్రుడు డి) ధూర్జటి

32. **కాళహస్తీశ్వర శతక కర్త?**

ఎ) కంచర్ల గోపన్న బి) బద్దెన సి) ధూర్జటి డి) వేమన

33. **దేశభాషలందు తెలుగు లెస్స కింది ప్రబంధాల్లో దేనిలోది?**

ఎ) మనుచరిత్ర బి) ఆముక్తమాల్యద

సి) పాండురంగ మహాత్మ్యం డి) పారిజాతాపహరణం

34. **తెలుగులో తొలి యక్షగానం "సుగ్రీవ విజయం" కర్త?**

ఎ) పాల్కురికి సోమన బి) శ్రీనాథుడు సి) కందుకూరి రుద్రకవి డి) అనంతామాత్యుడు

35. **వాల్మీకి చరిత్ర గ్రంథకర్త?**

ఎ) రఘునాథ నాయకుడు బి) విజయ రాఘవ నాయకుడు

సి) చేమకూర వేంకట కవి డి) సముఖం వేంకటకృష్ణుడు

36. **రాధికా స్వాంతనం రచయిత్రి?**

ఎ) రంగాజమ్మ బి) ముద్దు పళని సి) గంగా దేవి డి) రామభద్రాంబ

37. **కిందివాటిలో నిషిద్ధ కావ్యం?**

ఎ) విజయ విలాసం బి) వాల్మీకి చరిత్ర సి) రాధికా స్వాంతనం డి) రఘునాథాభ్యుదయం

38. విమర్శకులు ఏ యుగాన్ని క్షీణయుగమన్నారు?

ఎ) ప్రబంధ యుగం బి) దక్షిణాంధ్ర యుగం సి) శివకవి యుగం డి) కవిత్రయ యుగం

39. తెలుగులో తొలి నవల?

ఎ) రాజశేఖర చరిత్ర బి) గణపతి సి) రామచంద్ర విజయం డి) శ్రీరంగ రాజచరిత్ర

40. వీరేశలింగం రాసిన వ్యంగ్య రచన?

ఎ) ఆంధ్రకవుల చరిత్ర బి) రాజశేఖర చరిత్ర

సి) సత్యరాజా పూర్వదేశ యాత్రలు డి) చంద్రమతి చరిత్ర

41. తెలుగులో తొలినాటకం మంజరీ మధుకరీయం రచయిత?

ఎ) కందుకూరి వీరేశలింగం బి) కోదాడ రామచంద్ర శాస్త్రి

సి) తిరుపతి వేంకట కవులు డి) చిలకమర్తి

42. ఆధునిక కవుల్లో ప్రసిద్ధులైన జంట కవులు?

ఎ) తిరుపతి వేంకట కవులు బి) కొప్పరపు సోదర కవులు

సి) పింగళి కాటూరి కవులు డి) సత్యాంజనేయులు

43. తెలుగులో తొలి జ్ఞానపీఠ బహుమతి గ్రహీత?

ఎ) గుఱ్ఱం జాషువా బి) కవిసామ్రాట్ విశ్వనాథ

సి) చెళ్లపిళ్ల వేంకట కవి డి) డా॥ సి. నారాయణ రెడ్డి

44. వ్యావహారిక భాషా ఉద్యమ నిర్మాత?

ఎ) కందుకూరి బి) గురజాడ సి) గిడుగు రామమూర్తి డి) చిన్నయసూరి

45. కన్యాశుల్క నాటక రచయిత?

ఎ) కందుకూరి బి) గురజాడ సి) చిలకమర్తి డి) కొక్కొండ వేంకటరత్నం

46. గద్యతిక్కన బిరుదున్న కవి?

ఎ) గురజాడ బి) కందుకూరి వీరేశలింగం సి) చిన్నయసూరి డి) చిలకమర్తి

47. తెలుగులో తొలి కథానిక రచయిత?

ఎ) వీరేశలింగం బి) ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి సి) గురజాడ డి) రామప్రోలు

48. ఆంధ్ర మిల్టన్ బిరుదున్న కవి?

ఎ) పానుగంటి బి) చిలకమర్తి సి) రాయప్రోలు డి) వావిలాల వాసుదేవ శాస్త్రి

49. ముసలమ్మ మరణం కావ్య రచయిత?

ఎ) చెళ్లపిళ్ల వేంకట కవి బి) విశ్వనాథ సి) కట్టమంచి డి) రాయప్రోలు

50. కవిత్వ తత్త్వ విచార గ్రంథకర్త?

ఎ) కందుకూరి వీరేశలింగం బి) కట్టమంచి రామలింగా రెడ్డి

సి) కొక్కొండ వేంకటరత్నం డి) గిడుగు రామమూర్తి

**51. అభ్యుదయ కవితాయుగ కర్త?**

ఎ) శ్రీశ్రీ బి) అనిసెట్టి సి) ఆరుద్ర డి) దాశరథి

**52. మహాంధ్రోద్యమం కావ్యకర్త?**

ఎ) ఆరుద్ర బి) దాశరథి సి) కాళోజి డి) తాపీ ధర్మారావు

**53. 'నీలిమేఘాలు' కవితా సంపుటి ఏ ఉద్యమానికి చెందింది?**

ఎ) భావ కవితా ఉద్యమం బి) అభ్యుదయ కవితా ఉద్యమం

సి) స్త్రీవాద కవితా ఉద్యమం డి) దళితవాద కవితా ఉద్యమం

**54. ''స్వేచ్ఛ'' నవలా రచయిత**

ఎ) రంగనాయకమ్మ బి) ఓల్గా సి) జయప్రభ డి) సావిత్రి

**55. దళిత కవితా సంపుటి ''పంచమ వేదం'' కర్త?**

ఎ) డా॥ ఎండ్లూరి సుధాకర్ బి) శిఖామణి సి) సతీష్ చందర్ డి) మద్దూరి నగేష్ బాబు

**56. తెలుగులో తొలి యాత్రా చరిత్ర గంథం?**

ఎ) కాశ్మీరు దీపకళిక బి) కాశీ యాత్ర చరిత్ర

సి) హైదరాబాదు యాత్రా చరిత్ర డి) అమెరికా యాత్ర చరిత్ర

**57. తెలుగులో తొలి వ్యాస సంకలనం?**

ఎ) సాహితీ సౌరభం బి) హితసూచిని

సి) సాహితీ పరిమళం డి) సాహిత్యంలో సంశయాలు

**58. తెలుగులో తొలి నాటిక?**

ఎ) చరమాంకము బి) ఇనుప తెరలు సి) తప్పెవరిది డి) కప్పలు

**59. 'కాంతం కథలు' రచయిత**

ఎ) శ్రీపాద సుబ్రహ్మణ్యం బి) చలం సి) మునిమాణిక్యం డి) వేలూరి శివరామశాస్త్రి

**60. సాక్షి వ్యాస సంపుటి రచయిత?**

ఎ) పానుగంటి లక్ష్మీనరసింహరావు బి) చిలకమర్తి సి) గురజాడ డి) శ్రీశ్రీ

జవాబులు

1) బి 2) సి 3) డి 4) ఎ 5) బి 6) సి 7) ఎ 8) డి 9) బి 10) సి 11) డి 12) బి 13) సి 14) డి
15) బి 16) సి 17) డి 18) ఎ 19) బి 20) సి 21) ఎ 22) డి 23) బి 24) బి 25) ఎ 26) బి 27) సి
28) బి 29) సి 30) ఎ 31) బి 32) సి 33) బి 34) సి 35) ఎ 36) బి 37) సి 38) బి 39) ఎ 40) సి
41) బి 42) ఎ 43) బి 44) సి 45) బి 46) బి 47) సి 48) బి 49) సి 50) బి 51) ఎ 52) బి 53) సి
54) బి 55) సి 56) బి 57) బి 58) సి 59) సి 60) ఎ

## విభాగము - 2

# కవులు - కావ్యాలు ; రచయితలు - రచనలు

1. నన్నయ ఏ కాలానికి చెందినవాడు

   ఎ) 10 వ శతాబ్దం బి) 11 వ శతాబ్దం సి) 12 వ శతాబ్దం డి) 9 వ శతాబ్దం

2. 'ఆంధ్ర శబ్ద చింతామణి' అనే వ్యాకరణ గ్రంథాన్ని రచించిన వారు

   ఎ) మంచన బి) కేతన సి) చిన్నయసూరి డి) నన్నయ

3. నన్నయ బిరుదు?

   ఎ) ఆదికవి బి) శబ్దశాసనుడు సి) మొదటిరెండు డి) కవిబ్రహ్మ

4. కింది వాటిలో నన్నయ కవితాలక్షణం కానిది?

   ఎ) ప్రసన్న కథాక కవితార్థయుక్తి బి) దసాభ్యుచిత బంధం
   సి) నానారుచిరార్థ సూక్తినిధిత్వం డి) అక్షర రమ్యత

5. నన్నయకు భారత రచనలో సహకరించిన వారు

   ఎ) అయ్యన భట్టు బి) చేతన భట్టు సి) మొదటి ఇద్దరూ డి) నారాయణ భట్టు

6. పాల్కురికి సోమనాథుడు ఏ భాషల్లో పండితుడు

   ఎ) సంస్కృతం బి) తెలుగు సి) కన్నడం డి) ఇవన్నీ

7. పాల్కురికి సోమనాథుడు ఏ కాలానికి చెందినవాడు

   ఎ) 11 వ శతాబ్దం బి) 12 వ శతాబ్దం సి) 13 వ శతాబ్దం డి) 14 వ శతాబ్దం

8. శతక లక్షణాలు ఉన్న తొలి తెలుగు శతకం?

   ఎ) వృషాధిప శతకం బి) సుమతీ శతకం సి) భాస్కర శతకం డి) వేమన శతకం

9. కింది వాటిలో పాల్కురికి సోమన రచన?

   ఎ) బసవపురాణం బి) పండితారాధ్య చరిత్ర సి) అనుభవసారం డి) ఇవన్నీ

10. రంగనాథ రామాయణాన్ని రచించింది?

    ఎ) తిక్కన బి) గోనబుద్ధారెడ్డి సి) తిమ్మక్క డి) ఎఱ్ఱన

11. గోన బుద్ధారెడ్డి ఏ కాలానికి చెందినవాడు

    ఎ) 11 వ శతాబ్దం బి) 12 వ శతాబ్దం సి) 13 వ శతాబ్దం డి) 14 వ శతాబ్దం

12. తెలుగులో వచ్చిన రామాయణాలలో మొట్ట మొదటిది?

    ఎ) రంగనాథ రామాయణం బి) నిర్వచనోత్తర రామాయణం
    సి) ఎఱ్ఱన రామాయణం డి) భాస్కర రామాయణం

13. తిక్కన ఎవరి ఆస్థాన కవి?

ఎ) ప్రోలయ వేమారెడ్డి బి) మనుమసిద్ధి

సి) రాజరాజ నరేంద్రుడు డి) పెదకోమటి వేమారెడ్డి

14. తిక్కన బిరుదు

ఎ) కవిబ్రహ్మ బి) ఉభయ కవి మిత్రుడు సి) మొదటిరెండు డి) ప్రబంధ పరమేశ్వరుడు

15. తిక్కన భారతంలో ఎన్ని పర్వాలను రచించాడు?

ఎ) రెండున్నర బి) పదిహేను పర్వాలు సి) అరపర్వం డి) పద్దెనిమిది పర్వాలు

16. కవిత్వంలో తెలుగు పదాలను ఎక్కువగా ఎక్కువగా వాడిన కవి ఎవరు?

ఎ) నన్నయ బి) నన్నెచోడుడు సి) పాల్కురికి సోమనాధుడు డి) తిక్కన

17. తిక్కన మనుమసిద్ధికి అంకిత మిచ్చిన రచన?

ఎ) నిర్వచనోత్తర రామాయణం బి) భారతం సి) మొదటిరెండూ డి) ఇవేవీకాదు

18. రంగనాథ రామాయణం ఏ రకమైన కావ్యం

ఎ) పద్యకావ్యం బి) గద్యకావ్యం సి) చంపూకావ్యం డి) ద్విపదకావ్యం

19. సుమతీ శతక కర్త ?

ఎ) మారన వెంకయ్య బి) బద్దెన సి) ఎలకూచి బాలసరస్వతి డి) వేమన

20. 'నీతి శాస్త్ర ముక్తావళి' గ్రంథ రచయిత?

ఎ) మంచన బి) పొన్నెగంటి తెలగన సి) బద్దెన డి) మారన వెంకయ్య

21. బద్దెన ఏ కాలానికి చెందినవాడు?

ఎ) 12 వ శతాబ్దం బి) 13 వ శతాబ్దం సి) 14 వ శతాబ్దం డి) 15 వ శతాబ్దం

22. 'కేయూరబాహు చరిత్ర' కు గ్రంథరచయిత ఎవరు?

ఎ) పోతన బి) సోమన సి) మంచన డి) తిక్కన

23. 'కేయూరబాహు చరిత్ర' కు ఆధార గ్రంథం?

ఎ) రాజశేఖర చరిత్ర బి) ఘాధాసప్త శతి

సి) మార్కండేయపురాణం డి) విద్ధసాల భంజిక

24. మంచన ఏ శతాబ్దానికి చెందినవాడు?

ఎ) 15 వ శతాబ్దం బి) 14 వ శతాబ్దం సి) 13 వ శతాబ్దం డి) 16 వ శతాబ్దం

25. 'కేయూరబాహు చరిత్ర' ఎవరికి అంకిత మివ్వబడింది?

ఎ) నండూరి గుండయా మాత్యుడు బి) మామిడి ప్రెగడయ్య

